654) కన్నడగౌళ

ప॥ ఈయపరాధములు సహించవయ్యా।పాయక మమ్ము రక్షించేపని నీదే కాదా॥

చ॥ ఆకడ నీకడ మాలోనంతర్యామివి నీవు।నీకు జేసేవిన్నపాలు నీ వెరుగవా।
పైకొని వోరువలేక పదరితి మింతేకాక।రాకపోక నీవు మమ్ము రక్షించకుండేవా॥

చ॥ అట్టు కెక్కి దాసుల మఱవక రక్షించేనీవు।గుట్టుతో మమ్ము సహించకుండేవా।

***



***

పట్టలేక వేగిరించి పైపై దూరితిమిగాక।ఇట్టె మా కీసిరులు నీ విచ్చినవే యెపుడు॥

చ॥ యిదె శ్రీవేంకటేశ మమ్మేలినవాడవు నీవు।వదలకుండ నీవు నావాడవే కావా।
అదన మన్నించగానే ఆస జేచాచితిగాక।చెదరక నాకే నాకు జేతిలోనివాడవు॥